www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -283 శనివారం 28 డిసెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా వినికిడి తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయింది



భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరంద్రమోదీ నివాళులర్పించారు.



- మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి
- ఇంటికి వెళ్లి నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము
- ప్రధాని మోడీ, అమిత్ షా తదితరుల శ్రద్ధాంజలి
- కేబినేట్ భేటీలో ఘనంగా నివాళి
- వారంపాటు దేశంలో సంతాపదినాలు
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
- ప్రధాన కార్యాలయాలపై జాతీయజెండా అవనతం

న్యూఢిల్లీ,డిసెంబర్ 27 ప్రజావినికిడి: ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల



ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరఫున, దేశ ప్రజల తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు.

మిగతాది 2లో...

## పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు

### రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న సర్పంచ్‌లు



2లో.

## అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా వేసిన కోర్టు

### వర్చువల్‌గా పాల్గొన్న బన్నీ



హైదరాబాద్,డిసెంబర్ 27 ప్రజావినికిడి: నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణను నాంపల్లి కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయడానికి పోలీసులు సమయం కోరారు. సంధ్య థియేటర్ ఘటనలో నాంపల్లి కోర్టులో జరిగిన విచారణకు వర్చువల్‌గా అల్లు అర్జున్ హాజరయ్యారు. విచారణను జనవరి 10కి నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. గతంలో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. మిగతాది 2లో...

## మన్మోహన్‌కు రేవంత్ నివాళి

### పార్థివదేహం వద్ద మంత్రులతో కలసి శ్రద్ధాంజలి

: మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు.



## తెలంగాణ టెట్ హాల్‌టిక్కెట్లు విడుదల

### జనవరి 2 నుంచి 20 వరకు పరీక్షల నిర్వహణ

హైదరాబాద్, డిసెంబర్ 27: (ప్రజావినికిడి,): తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్‌కు హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. జనవరి 2 నుంచి 20 వరకు జరిగే ఈ పరీక్షల హాల్‌టికెట్లను విద్యాశాఖ అధికారులు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

మిగతాది 2లో...




## మన్మోహన్ కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం

### తెలంగాణతో ఆయనది ప్రత్యేక అనుబంధం

- రాష్ట్ర ఏర్పాటుకు సహకరించారని కెసిఆర్ ప్రకటన



2లో.

## ఫార్ములా ఈ-కారు రేస్ కేసులో కెటిఆర్‌కు హైకోర్టు ఊరట

హైదరాబాద్,డిసెంబర్ 27 ప్రజావినికిడి,: ఫార్ములా ఈ -కారు రేస్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు మధ్యంతర బెయిల్‌ను హైకోర్టు మరో రోజు పాటు పొడిగించింది. ఫార్ములా- ఈ కార్ రేసు కేసులో కెటిఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టు విచా రించింది. ఈ నెల 21న కెటిఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై డిసెంబర్ 30 వరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని ఎసిబిని ఇంతకుముందు ఆదేశించిన విషయం విదితమే. ఆ తర్వాత విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది. దీంతో శుక్రవారం ఈ పిటిషన్‌ను విచారించిన కోర్టు ఈ నెల 31 వరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. తనపై ఎసిబి నమోదు చేసు చేసిన కేసులను కొట్టివేయాలని కోరుతూ ఈ నెల 21న కెటి ఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.అయితే, ఆ పిటిషన్‌పై ఇప్పటికే విచారణ చేపట్టిన ధర్మాసనం కెటిఆర్‌ను ఈనెల 30 వరకు అరెస్ట్ చేయకూడదని ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో విచారణను కొనసాగించవచ్చని హైకోర్టు పేర్కొంటూ కౌంటర్ దాఖలు



చేయాలని ఎసిబి, పురపాలక శాఖ కార్యదర్శి దానకిషోర్‌లకు నోటీసులు జారీ చేసింది. కేసులో 'కేటీఆర్ నాట్ టు అరెస్ట్'ను ఎత్తివేయాలని ఎసిబి పిటిషన్ దాఖలు చేయగా కౌంటర్ దాఖలు చేయాలంటూ కెటిఆర్, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. అయితే, కౌంటర్ దాఖలు చేసేందుకు ప్రభుత్వం సమయం కోరగా న్యాయమూర్తి విచారణను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లుగా ప్రకటించారు.

## భావితరాలకు మన్మోహన్ ఆదర్శం

### మన్మోహన్ సింగ్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఏపీ సీఎం చంద్రబాబు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు కేశినేని చిన్ని, డాక్టర్ బైరెడ్డి శబరి కూడా మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించారు. అనంతరం, మన్మోహన్ కుటుంబ సభ్యులను చంద్రబాబు పరామర్శించారు.



## బీసీల జనాభా ఎంతో తెలియకుండా రిజర్వేషన్ ఎలా ప్రకటిస్తారు ?

### నోరు తెరిస్తే సీఎం రేవంత్‌వి పచ్చి అబద్ధాలు

: ఎమ్మెల్సీ కవిత



## జనవరి మొదటివారంలో పంచాయతీ రిజర్వేషన్లు ?

**గ్రామ పంచాయతీ ఎన్నికలకు ముమ్మర కసరత్తు సంక్రాంతి తర్వాత షెడ్యూల్ విడుదల మూడు విడతల్లో**

**ఎన్నికలు బ్యాలెట్ పేపర్ ద్వారానే స్థానిక సమరం సర్పంచ్‌కు పింక్ కలర్, వార్డు సభ్యుడికి వైట్ కలర్**

**బ్యాలెట్లు 12,815 గ్రామ పంచాయతీలు 1.14లక్షల వార్డు సభ్యుల స్థానాలు**

హైదరాబాద్,డిసెంబర్ 27 ప్రజావినికిడి,: రాష్ట్రంలో వచ్చే ఏడాది నిర్వహించబోయే స్థానిక ఎన్నికలపై ప్రత్యేక ప్రభుత్వం దృష్టి సారించనుం ది. ముందు పంచాయతీ ఎన్నికలు, తర్వాత ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలు, ఆ తర్వాత మున్సిపల్, నగర పాలక సంస్థల ఎన్నికలను వరుసగా నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందిస్తోంది. ప్రజల్లో ప్రభుత్వం పట్ల ఉన్న




సానుకూలతను సొంతం చేసుకునేందుకు ఇప్పటికే స్థానిక ఎ న్నికలకు సిద్ధమవుతోంది. ముందుగా పంచాయతీరాజ్ చట్ట సవరణకు అవసరమైన ప్రక్రియను పూ ర్తి చేసిన ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల్లో తన హ వా చాటాలని కాంగ్రెస్ ప్రభుత్వం భారీ ప్రణాళిక సిద్ధం చేస్తోంది. సర్పంచ్‌లు, ఎంపీపీ, జడ్పీ చైర్మ న్లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవీకాలం ఇప్పటికే ముగిసింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా వేసిన కోర్టు

(మొదటి పేజి తరువాయి)

రిమాండ్ గడువు ముగియడంతో కోర్టు ముందుకు అల్లు అర్జున్ హాజరయ్యారు. డిసెంబర్ 4న ఆర్ టిసి క్రాస్ రోడ్డులో సంధ్య థియేటర్ లో పుష్ప 2 సినిమా విడుదల కావడంతో పాటు హీరో అల్లు అర్జున్ అక్కడికి రావడంతో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. మొత్తంగా టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా పడింది. ప్రస్తుతం మధ్యంతర బెయిల్ మీద బయట ఉన్న అల్లు అర్జున్ రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం నాంపల్లి కోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ గడువు సైతం పూర్తి కావడంతో హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయాన్ని నాంపల్లి కోర్టుకు తెలిపారు. రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం అల్లు అర్జున్ తరఫున ఆయన లాయర్లు కోర్టులో పిటిషన్ వేశారు. నాంపల్లి కోర్టు ఈ పిటిషన్ విచారణ స్వీకరించింది. కోర్టులో విచారణ ప్రారంభం కాగా, కౌంటర్ ధాఖలు చేసేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమయం కోరారు. దాంతో నాంపల్లి కోర్టు తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అల్లు అర్జున్ నేరుగా కాకుండా వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. మొదట అల్లు అర్జున్ విచారణకు వస్తారని నాంపల్లి కోర్టు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరఫున లాయర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లగా, అల్లు అర్జున్ అభ్యర్థనను కోర్టు మన్నించింది. నాంపల్లి కోర్టు విధించిన జ్యుడీషియల్ రిమాండ్ గడువు నేటితో ముగియనుందని విచారణ జరిపారు. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా డిసెంబర్ 4వ తేదీన సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా, ఆమె కుమారుడు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. థియేటర్ వద్ద తొక్కిసలాట కేసు విచారణనూ సైతం నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. జనవరి 10వ తేదీన తదుపరి విచారణను చేపట్టనున్నట్లు కోర్టు వెల్లడించింది. అల్లు అర్జున్ రిమాండ్ పై సైతం అదేరోజు విచారణ జరగనుంది.

# పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు

## రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న సర్పంచ్‌లు



హైదరాబాద్,డిసెంబర్ 27 ప్రజావినికిడి,: పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌లంతా మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్ లంగర్‌హౌస్‌లోని బాపు ఘాట్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి తెలంగాణ సర్పంచ్‌ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం పాటుపడ్డ సర్పంచ్‌ల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించడం లేదన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ఏడాది కాలంగా ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. పెండింగ్ బిల్లులను చెల్లించకపోవడంతో.. ఆర్థిక ఇబ్బందులు కొంతమంది సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కొందరి సర్పంచ్‌ల కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల కోసం తీసుకొచ్చిన డబ్బులకు వడ్డీలు కట్టలేక వేధింపులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇక మాజీ సర్పంచ్‌లను మభ్యపెట్టకుండా.. వీలైనంత త్వరగా పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, ఉపాధ్యక్షుడు కేశబొయిన మల్లయ్య, గణేష్, నవీన్ కుమార్, పల్లె వెంకటేశం, సంఘం రాష్ట్ర నాయకులు ప్రణీత్ చంద్, బాషబోయిన ఉప్పలయ్య, లాగ్గాని రమేశ్, పూర్ణ చందర్ గౌడ్ రాష్ట్ర కమిటి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ టెట్ హాల్‌టిక్కెట్లు విడుదల

## జనవరి 2 నుంచి 20 వరకు పరీక్షల నిర్వహణ

(మొదటి పేజి తరువాయి)

ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్- 1; మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు నిర్వహిస్తారు. జనవరి 2, 5, 11, 12, 19, 20 తేదీల్లో ఆరు రోజులు పేపర్ -2 పరీక్షలు జరగనుండగా.. జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నాలుగు రోజులు పేపర్ -1 పరీక్షలు నిర్వహిస్తారు. నవంబర్ 7 నుంచి 20 వరకు టెట్‌కు దరఖాస్తులు స్వీకరించగా.. దాదాపు 2.75లక్షల మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ కు సంబంధించిన హాల్ టికెట్లను టీజీ టెట్ కన్వీనర్ శుక్రవారం సాయంత్రం విడుదల చేశారు. టెట్ రాతపరీక్షలను కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు.ఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు. అంటే ఉదయం సెషన్‌లో ఉ. 8.45కు, మధ్యాహ్నం సెషన్‌లో 1.45 గంటలకు గేట్లను మూసివేయనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డుల్లో ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీని తీసుకెళ్లాలి. స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు .

# జనవరి మొదటివారంలో పంచాయతీ రిజర్వేషన్లు ?

ముందు సర్పంచ్ ఎన్నికలు, ఆ తర్వా త ఎంపీటీసీ, జడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. అందుకనుగుణంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. స్థానిక ఎన్నికలకు జనవరి మొదటివారంలో రిజర్వేషన్ల ప్రక్రియ పూ ర్తి కానుండడంతో సంక్రాంతి తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్నట్టుగా తెలిసింది.మూడు విడతల్లో ఈ పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భా విస్తున్నట్టుగా సమాచారం. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి కులగణనకు సంబంధించి పూర్తి నివేదిక అందిందని ఈ నేపథ్యంలోనే ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టుగా తెలిసింది. ఎన్నికల కమిషన్ కూడా దీనికి సంబంధించిన చ ర్యలకు సమాయత్తం అవుతున్నట్టుగా సమాచా రం. ఈ సంవత్సరం ఫిబ్రవరి 1వ తేదీతో సర్పంచు ల పదవీ కాలం ముగియగా, జూలై 3వ తేదీన ఎం పిటిసి, జడ్పిటిసి సభ్యుల పదవీ కాలం ముగిసిం ది. ప్రజాప్రతి నిధుల స్థానంలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల కు అవసరమైన ఏర్పాట్లను ఎన్నికల సంఘం చేప డుతోంది. జనవరి 14వ తేదీన ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేస్తే, ఆ తర్వాత 21 రోజుల్లో (ఫిబ్రవరి మొదటి వారంలో) ఎన్నికలు నిర్వహించే లా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్టుగా సమాచా రం. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి మండలానికి కనీసం ఐదు గ్రామ (ఎంపిటిసి స్థానాలు) ఉండేలా అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిన విషయం తెలిసిందే.గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతలు గా నిర్వహించాలని నిర్ణయించిన ఎన్నికల సం ఘం ఆ ప్రకారం ఒక్కో జిల్లాలోని మండలాలకు మూడు విడతలుగా ఎన్నికలను నిర్వహించనున్నట్టుగా తెలిసింది. దీంతోపాటు ఈ స్థానిక సంస్థల ఎన్నికలను బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహించాల ని నిర్ణయించినట్టు సమాచారం. అందులో భాగం గా సర్పంచ్‌కు పింక్, వార్డు సభ్యుడికి వైట్ కలర్ బ్యాలట్ పేపర్ ఉపయోగించనున్నట్టుగా తెలిసిం ది.

# దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయింది

(మొదటి పేజి తరువాయి)

అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ అత్యవసరంగా సమావేశమై ఘనంగా నివాళి అర్పించింది. వారంపాటు సంతాపదినాలు ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. అటు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయజెండాను సగానికి దించారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ



రద్దు చేసుకుంది.92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడించింది. ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

# మన్మోహన్‌కు రేవంత్ నివాళి

న్యూఢిల్లీ,డిసెంబర్ 27 ప్రజావినికిడి,:

మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సీఎంతోపాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, తెలంగాణ ఎంపీలు ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూ మార్గ్ వద్ద ఉన్న మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్నారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారతదేశ ప్రజలకు తీర్చలేనటువంటి లోటన్నారు. 1991లో పీవీ నరసింహారావు ప్రధాని మంత్రిగా ఉన్నప్పుడు మొట్ట మొదటిసారిగా మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక శాఖ మంత్రి నియమించారని గుర్తు చేశారు. 15 టన్నుల బంగారాన్ని కుదవపెట్టి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చారన్నారు. భారతదేశ ఆర్థిక పరిస్థితి కుదేలైన సమయంలో ప్రధానిగా పీవీ నరసింహారావు, ఆర్థిక శాఖ మంత్రిగా మన్మోహన్ సింగ్ వచ్చారని వెల్లడించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి గల ముఖ్య కారకుడు



మన్మోహన్ సింగ్ అని మల్లు రవి కొనియాడారు. ఆ ఐదు సంవత్సరాలు ఆర్థిక ఇబ్బందులను బయటపడి ప్రగతి పథంలో ముందుకు వెళ్ళిందన్నారు. మన్మోహన్ సింగ్ అంటేనే సంస్కరణలకు పెట్టింది పేరని.. దేశం ఒక మహా నేతను కోల్పోయిందన్నారు. మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన సంస్కరణల అడుగుజాడల్లోనే తదుపరి వచ్చిన ప్రధాన మంత్రులు నడుచుకున్నారని స్పష్టం చేశారు. ఆయనను గొప్ప ప్రధానిగా గుర్తించి సేవలను అందరూ తలచుకుంటున్నారన్నారు.

# మన్మోహన్ కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం

## తెలంగాణతో ఆయనది ప్రత్యేక అనుబంధం - రాష్ట్ర ఏర్పాటుకు సహకరించారని కెసిఆర్ ప్రకటన

## మన్మోహన్ అంత్యక్రియల్లో బిఆర్ఎస్ నేతలు - కెసిఆర్ ఆదేశాలతో హస్తినకు పయనం

హైదరాబాద్,డిసెంబర్ 27 ప్రజావినికిడి,:

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు భారత రాష్ట్ర సమితి నేతలు హాజరు కానున్నారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, పార్టీ ఎంపీలు, ప్రతినిధులు నివాళు లర్పించనున్నారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరు కావాలని కేటీఆర్, ఎంపీలను ఆ పార్టీ అధినేత ఆదేశించారు. ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారన్నారు. ఆయనతో తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు మన్మోహన్ అందించిన సహకారం తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదు. తెలంగాణ కోసం పోరాడిన సమయంలో ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ అండగా నిలిచారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగింది. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో ఆయన అందించిన సహకారం మరువలేనది. తెలంగాణ సమాజానికి



అత్యంత ఆప్తుడైన మన్మోహన్‌కు భారాస తరఫున ఘన నివాళులు' అని కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఢిల్లీకి బయల్దేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజ్యసభ ఎంపీలు, పలువురు నాయకులు శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలోని పార్టీ ఎంపీలు, నాయకుల బృందం ఘన నివాళు లర్పించనుంది. అంత్యక్రియల్లో పాల్గొని మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ నేతలు ఘనంగా వీడ్కోలు పలకనున్నారు. దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్ట్‌గా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారని కేసీఆర్ పేర్కొన్నారు. దాంతో పాటు తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం మన్మోహన్ సింగ్‌తో ఉంది. వారి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన నాకు వారితో వ్యక్తిగత అనుబంధముంది. వారెంతో స్థితప్రజ్ఞత కలిగిన దార్శనికులు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం తెలంగాణ సమాజం మరువదు. తెలంగాణ కోసం పోరాడుతున్న నాకు, టీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ వారు అండగా నిలిచారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో నాకు వారందించిన సహకారం మరువలేను. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. వారి కడసారి వీడ్కోలు సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొనాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను, ఎంపీలను ఆదేశించాను. ఈ మేరకు వారు హాజరుకానున్నారు అని కేసీఆర్ తెలిపారు.

# బీసీల జనాభా ఎంతో తెలియకుండా రిజర్వేషన్ ఎలా ప్రకటిస్తారు

## నోరు తెరిస్తే సీఎం రేవంత్‌వి పచ్చి అబద్ధాలు : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,డిసెంబర్ 27 ప్రజావినికిడి,:

సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతాడని, అందులో భాగంగానే ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చాడని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. బీసీల రిజర్వేషన్ పెంపుపై స్పష్టత ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి వీల్లేదని కవిత అన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ పేర్కొన్నదని చెప్పారు. బీసీ సంఘాలతో హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బీసీల జనాభా ఎంతో తెలికుండా హామీ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. జనాభాలో



సగానికిపైగా బీసీలు ఉన్నారని చెప్పారు. కానీ 42 శాతం అని కాంగ్రెస్ ఎలా చెబుతుందో అంతుపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే ఎన్నికలు నిర్వహిస్తారా.. అనే అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే ఎన్నికలు జరగనిచ్చేది లేదని స్పష్టం చేశారు. మండల కేంద్రాలు, జిల్లాల్లో నిరసన ప్రదర్శన చేస్తామన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చిన తర్వాత, బీసీ జనాభాను వెల్లడించిన తర్వాతే ఎన్నికలపై ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రభుత్వం ఆలోచన చేయకూడదని చెప్పారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3న ఇందిరా పార్కు వద్ద భారీ సభను నిర్వహిస్తామన్నారు. జనాభా లెక్కల్లో కులగణన చేపట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు ఏటా రూ.20 వేల కోట్లు బడ్జెట్ కేటాయిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిందని విమర్శించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
శనివారం 28 డిసెంబర్ 2024

# ఘనంగా యేసు మహిమ మందిరంలో క్రిస్మస్ వేడుకలు..







ప్రజావినికిడి,(హైదరాబాద్):యేసు మహిమ మందిరం పాస్టర్ జి జెకర్యా ఆధ్వర్యంలో కొత్తపేట లోని ఒక్క మిని హాల్ ఘనంగా సేమి క్రిస్టమస్ వేడుకలు నిర్వహించారు. దాదాపు 200 క్రైస్తవ సోదరులు పాల్గొని విజయవంతం చేశారు.ఈ క్రమంలో పాస్టర్ జి జెకర్యా విలేకర్లతోమాట్లాడతూ, ఏసుక్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగ జరుపుకుని, ఎంతో పవిత్రంగా భావిస్తారు.జీసస్ జన్మించి నేటికి రెండు వేల ఏళ్లు దాటినా కరుణామయుడుగానూ, దయా మయుడుగానూ క్రైస్తవులతో ఆరాధనలను అందుకుంటున్నాడు. 2 వేల ఏళ్ల కిందట రోమ్ సామ్రాజ్యాన్ని పాలించే ఆగస్టస్ సీజర్ తన రాజ్యంలో ఎంత మంది జనాభా ఉన్నారో లెక్కించాడు. సులభంగా ఈ లెక్కలు సేకరించడానికి వీలుగా ప్రజలందరూ ఎవరి స్వగ్రామాలకు వాళ్ళు డిసెంబరు 25 తేదీలోగా చేరుకోవాలని ఆజ్ఞాపించాడు అని చరిత్ర గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# భారతదేశ ఆర్థిక ఆధ్యాత్మిక ఆధ్యుడు

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల ప్రగాఢ సానుభూతి

## తెలిపిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన కూన శ్రీశైలం గౌడ్.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ,1982 నుండి 1985 వరకు ఆర్ బి ఐ గవర్నర్,1991 నుండి 1996 వరకు భారతదేశ ఆర్థిక మంత్రిగా అదేవిధంగా 2004 నుండి 2014 దేశ ప్రధానిగా పనిచేసి భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యేక సంస్కరణలు రూపొందించారు. అలాగే పేద ప్రజల మనుగడ కోసం ఉపాధి హామీ పథకం,ఆహార భద్రత పథకలు ప్రవేశపెట్టి విదేశీ వ్యాపార వర్తక పెట్టుబడులను ఆకర్షించారు.భారతదేశ చరిత్రలోనే మొదటిసారిగా రుణమాఫీ పరిచయం చేసిన మహోన్నుడు మన్మోహన్ సింగ్.. 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు కోట్ల మంది రైతులకు 72,000 కోట్ల రుణమాఫీ మన్మోహన్ సింగ్ హయాంలో జరిగిందన్నారు.ఉమ్మడి తెలుగు రాష్ట్రాల చిరకాల కోరిక రాష్ట్ర విభజన అనుకూల,అననుకూల పరిస్థితులను ఆలోచించి రాష్ట్ర విభజనకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు అని తెలిపారు. ఈ సంతాప కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి,మాజీ కౌన్సిలర్ ఆరిఫ్ కంటెస్టెంట్ కార్పొరేటర్స్ బండి శ్రీనివాస్ గౌడ్,బాలప్ప, ఇలయ్యగౌడ్,శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, బలరాం,చౌడశ్రీనివాస్, కూన రాఘవేందర్ గౌడ్,నాగిళ్ల శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్,ఏమో సాగర్, గౌరీశెట్టి శివ,కృష్ణ యాదవ్,సుశాంత్, మధు,అరుణ్ గౌడ్,కే శంకర్,విజయ్ గుప్తా, తోకల శ్రీను,సంతోష్, వీరబాబు,బిల్లా, గుమస్తా మధుసూదన్, అరుణ్ కుమార్, రామకృష్ణారెడ్డి, భాగ్యలక్ష్మి అలాగే మైనార్టీ నాయకులు ఖాజా భాయ్,చాంద్ పాషా,షాకీర్,మక్బుల్ బాయ్,లాల్ మహమ్మద్,చోటు, తోఫిక్,జాంగిర్ తదితరులు పాల్గొన్నారు..




# మాజీ ప్రధాని డా:మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటన్నారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో డా: మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి తన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని.. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావని ఆయన సేవలను గుర్తుకు చేశారు.కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని పేర్కొన్నారు. నిజాయితీ,మంచితనంసమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలని సూచించారు.ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డా.ఆవిజే జేమ్స్,129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్,సిద్దనోల సంజీవ రెడ్డి,ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్,గణేష్, బుయ్యని శివ, సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి,పండరి రావు, ఎండీ లాయక్, సంతోష్ ముదిరాజ్, కొలన్ జీవన్ రెడ్డి, ప్రసాద్,నాగి రెడ్డి, హరి,నాగరాజు, ఉస్మాన్,పిల్లి ఆంజనేయులు, రంగయ్య,షఫీ,భాస్కర్ రెడ్డి,కరణ్, తులసి,అరుణ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి

## సిపిఐ,ఏఐఎస్ఎఫ్ నాయకుల నివాళులు.

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):



భారత దేశ మాజీ ప్రధాని ఆర్థిక నిపుణులు మన్మోహన్ సింగ్ మృతికి నేడు జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.దేశం ఆర్థిక నష్టాలో ఉన్నపుడు ఆర్థిక మంత్రిగా బాధ్యతలుచేపట్టి ఆర్థికసంస్కరణలుతీసుకువచ్చారని,యూపిఏ హయాంలో సుమారు 3 కోట్ల రైతులకు ఉపయోగపడేలా రైతు రుణమాఫీ దేశవ్యాప్తంగా అమలుచేసిన గొప్ప వ్యక్తని,గ్రామీణ రైతులకు 100 రోజుల గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి ప్రజలకు ఆర్థిక స్వావలాంబన కల్పించి,ప్రజలకు సమాచార హక్కు,విద్య హక్కు చట్టం,ప్రధానిగా ఉన్నన్ని రోజులు ఒక రూపాయి మాత్రమే జీతం తీసుకొన్న గొప్ప వ్యక్తని అలాంటి వారిని కోల్పోవడం యావత్తు భారత దేశానికి నష్టమన్నారు.వారికి సిపిఐ గా,ఏఐఎస్ఎఫ్ గా వారి కుటుంబానికి సంతాపం ప్రకటిస్తునామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,కార్యవర్గ సభ్యులు హరినాథ్, సహాయ కార్యదర్శి దుర్గయ్య,ఏఐఎస్ఎఫ్ నాయకులు అరవింద్,శివ,భువన్, మధు,సీనియర్ జర్నలిస్టు రామస్వామి,ఆర్ పి కాలనీ అధ్యక్షుడు భాస్కర్,ఇమామ్, ప్రభాకర్,శాంతమ్మ లు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ స్మృతి తీరని లోటు..

**మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పించిన**
**శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శేఖర్ యాదవ్.. సంజయ్ యాదవ్..**

ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 27,
మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ స్టాచ్ దగ్గర గడ్డం శేఖర్ యాదవ్ సంజయ్ యాదవ్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించిన ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్ నివాళులు అర్పించిన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.దూరదృష్టి గల నాయకుడు,ప్రఖ్యాత ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, భారతదేశ పురోగతికి ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని పేర్కొన్నారు.దేశానికి మన్మోహన్ సింగ్ చేసిన కృషి, దేశ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎప్పటికీ గుర్తుండి పోతుందన్నారు. మన్మోహన్ సింగ్ మరణంతో కాంగ్రెస్ పార్టీ ఒక సుశిక్షితుడైన సైనికుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీ నిర్ణయమే తన నిర్ణయంగా శిరసావహించిన మన్మోహన్ సింగ్
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు.సంక్షేమ పథకాలను ప్రజలకు హక్కుగా కల్పించిన ఘనత మన్మోహన్ సింగ్ కి దక్కుతుందన్నారు. విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం,ఆహార భద్రత చట్టం,ఉపాధి హామీ చట్టం వంటి ఎన్నో చట్టాలు ప్రధాని మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి వచ్చాయని గుర్తు చేశారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. మన్మోహన్ సింగ్ చిత్తశుద్ధి,ప్రజాసేవ పట్ల అంకితభావం మనందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు.ఈ విషాద తరుణంలో ఆయన కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు తన సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలార్లు బండి శ్రీకాంత్ యాదవ్,తాజ్ బాబా బొబ్బిలి శేఖర్, నర్సింగ్ రావు,నజీర్ భాయ్ మీట్టు అంజయ్య,సంజీవ్ రెడ్డి,రాజు,శ్రీధర్ ఉమన్నా,రాకేష్, జగదీష్,వర్ధన్,కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# మన్మోహన్ సింగ్ సేవలు మర్వాలేనివి

**- మాజీ ఎంపీటీసీ భీమగౌని భాస్కర్ గౌడ్..**

ప్రజావినికిడి, (అబ్దుల్లాపూర్మెట్): కుత్బుల్లాపూర్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ భీమగౌని భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.మాజీ ఎంపీటీసీ మాట్లాడాతూ, మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు గుర్తు చేశారు. తెలంగాణ ఆకాంక్ష నెరవేర్చడానికి మన్మోహన్ సింగ్ ఎంతో కృషి ఉందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్ ప్రసాద్ రెడ్డి బి.గౌరీ శంకర్,ఎస్ ప్రవీణ్ గౌడ్, పి.సిద్ధిరాజు చారి,కే. నర్సింగరావు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అమర్ రహే..

## దేశం గొప్ప నాయకుణ్ణి కోల్పోయింది..

**- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**పట్టణ ముఖ్య కూడలి లో ఘన నివాళి..**

ప్రజావినికిడి,(షాద్ నగర్):
భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశ ప్రజలకు తీరని లోటని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విచారం వ్యక్తం చేశారు.శుక్రవారం మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ పట్టణ ముఖ్య కూడలిలో కార్యకర్తల తో కలసి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ, మన్మోహన్ సింగ్ లాంటి గొప్ప వ్యక్తి మన మద్య లేకపోవడం బాధాకరం అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, అభిమానులకు ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భౌతికంగా వారు మనకు దూరం అయినా,ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు,చట్టాల రూపంలో భారతదేశ అభివృద్ధిలో సజీవంగా ఉంటాయాన్నారు. ప్రధాని పీవీ నరసింహారావు నేతృత్వంలో ఆర్థిక మంత్రిగా గొప్ప ప్రణాళికలను రచించి, వాటిని అమలుచేసి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించారని కొనియాడారు. ప్రధానమంత్రిగా తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల కలను సాకారం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నాట్కో మజ్ దూర్ యూనియన్ నూతన క్యాలెండర్ ను

# ఆవిష్కరణ చెసిన ఎంపి రఘునందన్ రావు..నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి.

**కార్మికులకు అండగా ఉంటాం.. : రఘునందన్ రావు.. మెదక్ ఎంపి మజ్ దూర్ యూనియన్ అధ్యక్షులు..**

ప్రజావినికిడి,(హైదరాబాద్):
హైదరాబాద్ లోని రఘునందన్ రావు క్యాంపు కార్యాలయంలో నాట్కో మజ్ దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చెసిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రఘునందన్ రావు మెదక్ ఎంపి మజ్ దూర్ యూనియన్ అధ్యక్షులు..నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మజ్ దూర్ యూనియన్ అధ్యక్షులుపాల్గొన్నారుఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ,కార్మికులకు అండగా ఉంటామని,కార్మికుల సమస్యల పరిష్కారాల కోసం కృషి చేస్తానని అన్నారు.కార్మికుల శ్రేయస్సే మజ్ దూర్ యూనియన్ యొక్క లక్ష్యమని అన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, కార్మికుల సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.కార్మికుల అభివృద్ధి కోసం కార్మికుల హక్కులను సాధించుకోవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రావు, శ్రీనివాస్,శ్రీను, నర్సింహాపాండు,విష్ణు,యాదిరెడ్డి,రాం సింగ్, బాబు,రాందాస్,శేఖర్, వన్నారాయణ, కుమార్, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ ,సత్తయ్య, యాదయ్య,నరేష్ ఆంజనేయులు, పాండుమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్ ఎయిర్పోర్టులో

# 15 లక్షలు విలువ చేసే మద్యం బాటిళ్లు స్వాధీనం..

**- డ్యూటీ ఫ్రీ లిక్కర్ దందా చేస్తున్న ఇద్దరు పోలీసులు...-5గురుపై కేసు నమోదు.. - శంషాబాద్ ఎక్సైజ్ సూపర్డెంట్ కృష్ణప్రియ..**

ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 27: శంషాబాద్ ఎయిర్పోర్టులో పనిచేస్తున్నకానిస్టేబుల్ హోంగార్డులు కలిసి డ్యూటీ పై లిక్కర్ను ఎక్సైజ్ బృందం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నూతన సంవత్సరం వేడుకల కోసం భారీగా కొనుగోలు చేసిన రూ. 15 లక్షల విలువ చేసే మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.వీఐపీలు వచ్చినప్పుడు ప్రోటోకాల్ లో భాగంగా విధులు నిర్వహించినటువంటి ఈ కానిస్టేబుల్, హోంగార్డు మరి కొంతమంది కలిసి ఎయిర్పోర్టులో ఉండే డ్యూటీ ఫ్రీ లిక్కర్ దుకాణాల నుంచి మద్యాన్ని పలువురు ప్యాసింజర్ల పేరుతో కొనుగోలు డ్యూటీ ఫ్రీ మద్యం బాటిలను అమ్మకాలు చేపడుతూ,లాభాలను ఆర్జిస్తున్నారు.ఈ విషయాన్ని పసిగట్టినటువంటి ఎక్సైజ్ డిటిఎఫ్ పోలీసులు డ్యూటీ ఫ్రీ మద్యం అమ్మకాలు జరుపుతుండగా మూడు కార్లను, వాటిలో లభించిన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.పట్టుకున్న మద్యం విలువ రూ.15 లక్షలు ఉంటుందని శంషాబాద్ ఎక్సైజ్ సూపర్డెంట్ కృష్ణప్రియ తెలిపారు.ఇలా చేయడం వల్ల ఎక్సైజ్ ఆదాయానికి చాలా గండి పడుతుందని సమాచారం మేరకు ఈ మద్యం బాటీలను పట్టుకున్నట్లు తెలిపారు.

సి ఓ ఆర్ నం. 170/2024, 171/2024 యూ/ఎస్.34(%ఖ%) టి.ఎస్ ఎక్సైజ్ చట్టం, 968 శంషాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్

నిందితుల వివరాలు..

గేమ్య నాయక్ తండ్రి పేరు మాల్యా నాయక్, వయస్సు సుమారు 37 సంవత్సరాలు ఆర్జిఐఏ కానిస్టేబుల్, శంషాబాద్,గీధర హరీష్ కుమార్ రెడ్డి తండ్రి ధర్మ రెడ్డి, వయస్సు సుమారు 24 సంవత్సరాలు, పొట్లూరి రాఘవేంద్రరావు తండ్రి మురళీ కృష్ణ, వయస్సు సుమారు 36 సంవత్సరాలు, బండారి లింగయ్య తండ్రి అల్లమయ్య, వయస్సు సుమారు 36 సంవత్సరాలు, మహేశ్వర్ హైదరాబాద్ డ్యూటీ ఫ్రీ షాప్‌లోని బిల్లింగ్ కౌంటర్‌లో పనిచేస్తున్నారు (ఏ4కి అసిస్టెంట్) (పరారీలో ఉన్నారు.

స్వాధీనం చేసుకున్న ప్రాపర్టీ..

హైదరాబాద్ డ్యూటీ ఫ్రీ లిక్కర్ (41) సీసాలు,ఒక్కొక్కటి (1లీ) సామర్థ్యం (40.4 లీటర్లు)డిఫెన్స్ లిక్కర్- (6) సీసాలు, ఒక్కొక్కటి (750)ఏం ఎల్ సామర్థ్యం (4.5 లీటర్లు)మొబైల్ ఫోన్లు- (04)3 కార్లు- హ్యుందాయ్ వెన్యూ కార్- టి ఎస్ 07 హెచ్ యు 2111, హ్యుందాయ్ ఐ 20 కారు టీజీ 09 డి 123, మారుతీ స్విఫ్ట్ కార్- ఏపి 09 బి డబ్ల్యు 4066 మొత్తం విలువ 15,00,000/- (పదిహేను లక్షలు)

గేమ్య నాయక్ (ఏ 1) ఆర్జిఐఏ శంషాబాద్ పోలీస్ కానిస్టేబుల్‌గా గత 2.5 సంవత్సరాల నుండి ఆర్.జి.ఐఏ విమానాశ్రయంలోని ఆర్ జి ఐ ఏ పోలీస్ అవుట్‌పోస్ట్‌లో పనిచేస్తున్నారు. బండారి లింగయ్య (ఏ4) గత 5 సంవత్సరాల నుండి ఆర్జిఐఏ విమానాశ్రయంలోని ఆర్ జి ఐఏ పోలీస్ అవుట్‌పోస్ట్‌లో ఆర్జిఐఏ శంషాబాద్ హోంగార్డ్‌గా పనిచేస్తున్నాడు. ప్రయాణీకులను బోర్డింగ్‌లో దింపేందుకు పై అధికారికి తెలియజేసినట్లు వారు వీఐపీల కోసం ప్రోటోకాల్ విధులు నిర్వహించేవారు.ఈ క్రమంలో హైదరాబాద్ డ్యూటీ ఫ్రీ షాప్‌లోని బిల్లింగ్ కౌంటర్‌లో పనిచేస్తున్న మహేందర్ (ఏ5)తో పరిచయం ఏర్పడింది.విదేశీ దేశాల నుండి ఇండియన్ ఇంటర్నేషనల్



ప్రయాణీకులు వచ్చినప్పుడు,ఏ 1 అలాగే ఏ 4 డ్యూటీ-ఫ్రీ బాటిల్స్‌కు సంబంధించి ప్రయాణీకుల పాస్‌పోర్ట్ మరియు బోర్డింగ్ పాస్‌తో దుకాణంలో బాటిళ్లను కొనుగోలు చేయడానికి వారిని సంప్రదించారు.దీని నుంచి ఒక్కొక్కరు 15-20 బాటిళ్లను సేకరిస్తున్నారు.వారికి విమానాశ్రయంలో ప్రత్యామ్నాయ విధులు ఉన్నాయని 27.12.2024న, హైదరాబాద్ డ్యూటీ ఫ్రీ బాటిళ్లను సేకరించడం, రవాణా చేయడం మరియు విక్రయించడం వంటి విశ్వసనీయ సమాచారం మేరకు, డిటిఎఫ్ శంషాబాద్ బృందం 9 ఉదయం డ్యూటీ నుండి రిలీవ్ అయిన గేమ్య నాయక్ %యూ 07 ఎఖ% 2111 నంబర్ గల హ్యుందాయ్ వెన్యూ కారును పట్టుకున్నారు. హరీష్ కుమార్ (%ూ%2)తో ఓఆర్ఆర్ ఎగ్జిట్ శంషాబాద్ వద్ద (4) రాయల్ సెల్యూట్ బాటిళ్లను సేకరించడానికి వచ్చినప్పుడు పట్టుకున్నారు.గేమ్య నాయక్ కారులో వెతకగా,(6) హైదరాబాద్ డ్యూటీ ఫ్రీ మద్యం సీసాలు మరియు (4) డిఫెన్స్ మద్యం సీసాలు దొరికాయి. విచారణలో,గెమ్యా నాయక్ (16) గోల్డ్ లేబుల్ బాటిళ్లను రాఘవేంద్రరావు (%ూ%3)కి తన ఆర్ట్ బొటిక్ హోటల్,గౌలిదొడ్డిలో డెలివరీ చేసి,టిజి09 డి 123 నంబర్ గల తన హ్యుందాయ్ %×%20 కారులో ఉంచినట్లు వెల్లడించాడు.వెంటనే ఆర్ట్ బొటిక్ హోటల్‌కు వెళ్ళాము. అక్కడ రాఘవేంద్రరావు (%ూ%3) తన హ్యుందాయ్ %×%20 కారు పక్కన నిలబడి ఉన్నాడు.కారును శోధించగా,(8) గోల్డ్ లేబుల్ విస్కీ బాటిళ్లు, ఒక్కొక్కటి (1లీటర్) కెపాసిటీ లభ్యమయ్యాయి. ఇంకొక కేసులో బండారి లింగయ్య (ఏ 4) మారుతీ డిజైర్ కారు,ఏపీ 09 బి డబ్ల్యు 4066 ను ఆరామ్‌ఘర్ ఎక్స రోడ్స్,రాజేంద్ర నగర్ వద్ద పట్టుకున్నాము. వాహనాన్ని వెతకగా, (23) డ్యూటీ ఫ్రీ మద్యం సీసాలు, ఒక్కొక్కటి 1లీటర్ సామర్థ్యం అలాగే (2) డిఫెన్స్ లిక్కర్ బాటిళ్లు, ఒక్కొక్కటి 750మి.లీ.దొరికినవి. ఏ 1- %ూ%4ని అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ కోసం ఎస్ హెచ్ ఓ శంషాబాద్‌కు అప్పగించాము మరియు ఏ5 ను పట్టుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నామని

అన్నారు.ఏర్పాట్లు డ్యూటీ ఫ్రీ మద్యన్ని పట్టుకున్నటువంటి ఎక్సైజ్ సిబ్బందిని డిటిఎఫ్ ఇతర అధికారులను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలహాసన్ రెడ్డి దశరథ,ప్రోహిబిషన్ అదేవిధంగా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, రంగారెడ్డి,కృష్ణ ప్రియ, జిల్లా ప్రోహిబిషన్ అలాగే ఎక్సైజ్ అధికారి,శంషాబాద్, ఎ.శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ అభినందించారు.ఈ మద్యం పట్టుకున్న టీం లో డిఎఫ్ టి శంషాబాద్ బృందం, ప్రోహిబిషన్ ఎక్సైజ్, ప్రవీణ్ కుమార్, ఇన్స్పెక్టర్,డీటీఎఫ్ శంషాబాద్,శ్రీకాంత్ రెడ్డి,సబ్ ఇన్‌స్పెక్టర్, డీటీఎఫ్ శంషాబాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

**చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):

ఖరీదైన వైద్యం అవసరమయ్యే ఆరోగ్య సమస్యలు, బంధుమిత్రుల ప్రాణ నష్టం,ప్రకృతి వైపరీత్యాల వంటి అనూహ్య సంఘటనల కారణంగా ఆస్తులు మరియు జీవనోపాధిని కోల్పోవడం,రోడ్డు ప్రమాదాలు,అగ్ని ప్రమాదాలు మొదలైనవి జరిగినప్పుడు ఆదుకోవడానికే ముఖ్యమంత్రి సహాయనిధి ఏర్పాటు చేయబడిందని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. ఫరూక్ నగర్ మండల బూర్గుల గ్రామానికి చెందిన మంగలి గోపాల్,ఎస్ జ్యోతి, మరియు మధురపూర్ గ్రామానికి చెందిన శివకుమార్ గౌడ్ మామిడిపల్లి కి చెందిన యం.రాజు శ్రీనివాసుల గూడకి చెందిన పి.అంజయ్య లకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సీఎంఆర్ఎప్ చెక్కులు అందచేశారు.ఈ కార్యక్రమం లో ఫరూక్ నగర్ మాజీ వైస్ ఎంపీపీ మాచారం హరికృష్ణ గౌడ్, మధురాపూర్ మాజీ సర్పంచ్ బొమ్మ రంగయ్య గౌడ్ మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కాట్న మాధవి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ చౌరస్తా ఎలికట్ట చౌరస్తా లో వాహనాలను తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు..



**వాహనాలు తనిఖీ చేస్తున్న శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం..**



**ట్రాఫిక్ ఏసీబీ నాగభూషణంతో పాటు షాద్ నగర్ ఎస్సై రవీందర్ నాయక్..**


ప్రజావినికిడి,(షాద్ నగర్):

రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం రోజు షాద్ నగర్ చౌరస్తాలో అలాగే ఎలికట్ట చౌరస్తాలో ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీలలో శంషాబాద్ ఏసీపి నాగభూషణం పాల్గొనగా షాద్ నగర్ ట్రాఫిక్ ఎస్సై రవీందర్ నాయక్ అలాగే ట్రాఫిక్ సిబ్బంది ఆధ్వర్యంలో ముమ్మురు తనిఖీలు నిర్వహించగా మైనర్ కేసెస్ -05,విత్‌ౌట్ లైసెన్స్ -10,డ్రంక్ అండ్ డ్రైవ్ -10, ఆపోజిట్ డ్రైవింగ్ కేసెస్-43, సిగ్నల్ జంపింగ్-10,త్రిబుల్ రైడింగ్-5,సెల్ఫోన్ డ్రైవిగ్ -03, అనాధరైజడ్ పార్కింగ్ 40 కేసులు బుక్ చేసినట్టు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. పట్టుబడిన వారందరూ పై కేసులు బుక్ చేసి ఒకవేళ తమ పరిధిలో గల సెక్షన్ల వలన వీలైతే ఫైన్లు విధించి లేనియెడల కోర్టుకు తరలించనునట్టు షాద్ నగర్ పట్టణ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ట్రాఫిక్ పోలీసులు మైనర్ పిల్లలు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, తల్లిదండ్రులు కూడా డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, వాహనాలు నడిపే వాళ్ళు ఇష్టారాజ్యంగా వాహనాలు నడపకూడదని, మందు తాగి వాహనాలు నడపవద్దని,ఓవర్ స్పీడ్ లోవాహనాలు నడిపి ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని,ఇలా చేసిన ఎడల షాద్ నగర్ ట్రాఫిక్ పోలీసులు కఠినమైన చర్యలు తీసుకుంటారని షాద్నగర్ పట్టణ ప్రజలకు సూచించారు. ఈ రకమైన చట్టపరమైన చర్యలు ఉల్లంఘించిన యెడల ట్రాఫిక్ పోలీసులు తీసుకొనబోవు చర్యలకు,చట్టాలకు ప్రజలే తమ బాధ్యత వహించాలని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు..

**మాజీ ప్రధాని మృతి పట్ల సంతాపం తెలియజేసిన.. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..**

ప్రజావినికిడి (శంషాబాద్):డిసెంబర్ 27,మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభిప్రాయపడ్డారు. మాజీ ప్రధాని మృతి పట్ల సంతాపం తెలిపి విచారం వ్యక్తం చేశారు.మన దేశం ఇతర దేశాలకు పోటీపడే విధంగా ఆర్థిక సంస్కరణలు రూపొందించి తనదైన ముద్ర వేశారని కొనియాడారు.ఈ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రధానిగా ఆయన పోషించిన పాత్ర తెలంగాణ ప్రజలు మర్చిపోరని గుర్తు చేశారు.ఆయన మృతి దేశానికి తీరని లోటని,ఆయన రాజకీయ జీవితం, ప్రధాని గా ఆయన పనితీరు నేటితరం నాయకులకు ఆదర్శనీయమని అన్నారు.




## కానిస్టేబుల్ వేధింపులు

**పిహెచ్‌డి విద్యార్థి బలవన్మరణం - కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు**

హైదరాబాద్,డిసెంబర్ 27 ప్రజావినికిడి,:


కానిస్టేబుల్ వేధింపులు భరించలేక పరిశోధక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. ఈ ఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. ఉద్యోగం ఇప్పిస్తానని తండ్రి తీసుకున్న డబ్బు తిరిగివ్వాలని వేధించడంతో మనస్తాపానికి గురైన దీప్తి ఉరేసుకుని బలవన్మరణాని పాల్పడింది. ఈ కేసులో సంగీతరావు, అనిత, ఆమె తండ్రి సోమయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనిత భర్త అనిల్, సైదులు పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు.నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఘటన వివరాలిలా ఉన్నాయి. నాచారంలోని బాపూజీనగర్ సరస్వతీకాలనీకి చెందిన పులివర్తి దీప్తి(28) హబ్సిగూడలోని ఐఐసీటీ(ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ)లో ప్రాజెక్టు అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. దీప్తి తండ్రి సంగీతరావు ఐఐసీటీలో పనిచేసి పదవీ విరమణ పొందారు. సంగీతరావుకు డీజీపీ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా




పనిచేస్తున్న బెల్లా అనిల్‌తో పరిచయముంది. సంగీతరావు.. అనిల్ భార్య అనితకు ఐఐసీటీలో ఉద్యోగం ఇప్పిస్తానని రెండేళ్ల క్రితం రూ.15 లక్షలు తీసుకున్నాడు. ఈ ఏడాది సెప్టెంబరు వరకూ ఉద్యోగం ఇప్పించలేదు. దీంతో అనిల్ తన డబ్బు తిరిగివ్వాలని దీప్తిని అడిగేవాడు. డబ్బు తన తండ్రి తీసుకున్నాడని, ఆయన తమతో చాలా ఏళ్ల నుంచి కలిసి ఉండడం లేదని సమాధానం చెప్పింది. అనిల్ పట్టించుకోకుండా తన భార్యతో నాచారం ఠాణాలో ఫిర్యాదు చేయించాడు. దీప్తి, సంగీతరావు మీద ఛీటింగ్ కేసు నమోదైంది. అనిల్, అనిత న్యాయస్థానంలో సివిల్ దావా కూడా వేశారు. మనస్తాపానికి గురైన దీప్తి బుధవారం రాత్రి 10 గంటల సమయంలో చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లి వచ్చి చూసేసరికి అప్పటికే మరణించింది. ఫోన్ తనిఖీ చేస్తే.. సెల్ఫీ వీడియో ఉంది. నాచారం పోలీసులు అనిత, అనిల్, సోమయ్య, సైదులు మీద కేసు నమోదు చేశారు. 'నా మరణానికి అనిల్, ఆయన భార్య అనిత, ఆమె తండ్రి సోమయ్య కారణం. నాన్న డబ్బు తీసుకుంటే నామీద నకిలీకేసు నమోదు చేయించి జీవితాన్ని నాశనం చేశారు. ఈ కేసుల మీద పోరాడే స్థోమత లేదు. నా మరణంతోనైనా కుటుంబానికి న్యాయం జరుగుతుంది. నా చావుకు కారణమైన వాళ్లకు శిక్షపడాలి. నా మృతదేహాన్ని వైద్య పరిశోధనకు ఇచ్చేయండి' అని కన్నీరు పెట్టుకుంటూ సెల్ఫీ వీడియో చిత్రీకరించింది. దీప్తి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# పివి దార్శనికతకు ప్రతిరూపం మన్మోహన్ సింగ్ !



న్యూఢిల్లీ, డిసెంబర్ 27 ప్రజావినికిడి,:
పివి ప్రధాని కాకుండా ఉండివుంటే భారతదేశ గతి మరోలా ఉండేది. ఇప్పటిలా దేశం పరుగెత్తేది కాదేమో. ఆర్థిక సంస్కరణలతో దేశానికి పునాది వేసిన పివి...తన కార్యాచరణ కోసం నిపుణులైన వారిని ఆనాడు ఎంపిక చేసుకున్నారు. అలా ఎంపిక చేసుకున్న వారిలో అగ్రగణ్యులు మన్మోహన్ సింగ్. ఆర్థిక సంస్కరణ లకు బీజం వేయాలన్న లక్ష్యంతో పివి చాల లోతుగా ఆలోచించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో ఆనాడు ప్రణబ్ ముఖర్జీ లాంటి వారిని కూడా కాదని ఆర్థిక శాఖను ఏరికోరి మన్మోహన్ సింగ్‌కు కట్టబెట్టారు. తన ప్రణాళిక మేరకు మన్మోహన్ మాత్రమే పనిచేయగల సమర్థుడని పివి నమ్మారు కాబట్టే ఆర్థిక సంస్కరణల రథం పరుగెత్తింది. ఆర్‌బిఐ గవర్నర్‌గా మాత్రమే..పెద్దగా ఎవ్వరికీ గుర్తింపులేని మన్మోహన్ ఆనాడు పివి కేబినేట్‌లో చేరడంతో ఆయన ప్రతిభ కూడా బయటపడింది. పివి ప్రధానిగా బాధ్యతలు చేపట్టే నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉంది. విదేశీ బ్యాంకుల్లో బంగారం కుదువబెట్టారు. నిరుద్యోగం తాండవిస్తోంది. ఇవన్నీ బాగా ఆకళింపుచేసుకున్న నేతగా పివి నరసిహారావు ముందుగా దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దాలన్న సంకల్పంతో తన కార్యాచరణను ప్రారంభించారు. అలా పివి తనకు చేదోడువాదోడుగా, రాజకీయ మకిలి అంటని మన్మోహన్‌ను ఎంచుకోవడం ఓ పెద్ద మైలురాయిగా చెప్పుకోవాలి. అలా పివి మార్గనిర్దేశనంలో మన్మోహన్ ఆర్థికమంత్రిగా తనవంతు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఆ సంస్కరణలే నేటికీ మనకు అన్నం పెడుతున్నాయి. పివి తీసుకుని వచ్చిన సంస్కరణలను ఆనాడు అంతా వ్యతిరేకించి నా.. ఇవాళ మనమంతా విదేశాల వైపు చూడగులుగుతున్నా..విదేశీ చదువులకు వెళుతున్నా, విదేశీ వస్తువులను కొనగలుగుతున్నా..అందుకు ఆనాటి సంస్కరణలే బీజం వేశాయి. అలా తొలిసారి మన్మోహన్ సింగ్ ఆర్థికమంత్రిగా 1991లో బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఆధునిక భారత్ వైపు అడుగులు వేయించిన 1991 బడ్జెట్‌పై మన్మోహన్ సింగ్‌కు సొంత పార్టీ నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ముఖ్యంగా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరలను పెంచడం చాలామంది ఎంపీలకు మింగుడు పడలేదు. కానీ, మన్మోహన్ మాత్రం ఆ వ్యతిరేకతను చాలా సున్నితంగా స్వీకరించారు. ఇదంతా ఆనాటి ప్రధానిగా పివి అంతరంగం నుంచి వచ్చిన నిర్ణయం. అందుకే నాటి ప్రధాని పీవీ నరసింహారావు కూడా సభ్యులను ఒప్పించే భారం మన్మోహన్ పై వేసి మౌనంగా ఉండిపోయారు. ఈనేపథ్యంలో మన్మోహన్ తోటి సభ్యులను ఒప్పించి.. మెప్పించి ముందడుగు వేశారు. ప్రధానిగా పీవీ నరసింహారావు బాధ్యతలు చేపట్టగానే.. ఆర్థికమంత్రిగా మన్మోహన్ సింగ్‌ను ఎంపిక చేశారు. ఈ నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఎట్టకేలకు ఆయన 1991 జులై 24న గతంలో ఎప్పుడూ చూడని, భారత్ తలెత్తుకుని ముందుకు సాగేలా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. తన బడ్జెట్‌లోని వివిధ అంశాలను మన్మోహన్ ఆనాడు మీడియాకు స్పష్టంగా వివరించారు. దానిని 'బ్జడెట్ విత్ హ్యూమన్ ఫేస్'గా అభివర్ణించారు. తీవ్ర విమర్శల మధ్య కూడా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరల పెంపును సమర్థించారు. మరోవైపు సొంత పార్టీ నేతల్లో వచ్చిన అసంతృప్తిని నాటి ప్రధాని నరసింహారావు గమనించి.. ఆగస్టు1న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ మీటింగ్ ఏర్పాటుచేశారు. ఎంపీలు తమ ఆగ్రహం, అసంతృప్తిని బహిరంగంగా వెళ్లగక్కేందుకు అవకాశం ఇచ్చారు. వాటిని మన్మోహన్ నేరుగా ఎదుర్కొని సమాధానం చెప్పేలా నరసింహారావు మౌనంగా ఉన్నారు. ఈ సమావేశం 2, 3 తేదీల్లో ఇది సుదీర్ఘంగా కొనసాగింది. వాటిల్లో కూడా ప్రధాని పాల్గొన్నారు. ఈసందర్భంగా మన్మోహన్‌కు కేవలం మణిశంకర్ అయ్యర్, నాథూరామ్ మిర్ధా నుంచి మాత్రమే మద్దతు లభించింది. ఇది రాజీవ్‌గాంధీ ఆకాంక్షలకు తగినట్లు ఉందని నాడు అయ్యర్ వర్ణించారు. సభ్యులను శాంతపర్చేందుకు నాడు మన్మోహన్ ఎరువుల ధరల్లో స్వల్ప తగ్గింపును చేశారు. ఎల్‌పీజీ, పెట్రోల్ ధరల్లో మాత్రం రాజీ పడలేదు. మొత్తం మీద అన్ని పక్షాలను శాంతపరుస్తూనే.. ఎరువుల ధరలపై నియంత్రణ తొలగింపును కొనసాగించ గలిగారు. వాస్తవానికి బడ్జెట్ ప్రవేశపెట్టాల్సిన జులై నాటికి భారత విదేశీ మారకద్రవ్యం పూర్తిగా అడుగం టింది. దీంతో ఆ నెల ఆర్‌బీఐ తన వద్ద ఉన్న 41 టన్నుల బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వద్ద కుదవపెట్టి విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చుకొంది. ఆ సమయంలో విపక్షాలు ఆయన్ను 'మౌన ప్రధానమంత్రి' అంటూ విమర్శలు చేశాయి. ప్రధానంగా నేటి ప్రధాని మోడీ ఈ విషయంలో ఓ అడుగు ముందుకు వేసి మౌనముని అంటూ విమర్శించారు. ఆర్థిక దివాళ అంటూ విమర్శలు చేశారు. అయితే మన్మోహన్ పదేళ్ల కాలం నాటి ఆర్థిక వ్యవస్థకు, నేడు మోడీ అనుసరిస్తున్న ఆర్థిక వ్యవస్థ తీరును పరిశీలిస్తే మనమంతా ఎక్కడ ఉన్నామో గమనించవచ్చు. ధరల



పెరుగుదల, జిఎస్టీ పేరుతో పన్నుల భారం వంటివన్నీ చూస్తున్నాం. కానీ మన్మోహన్ కాలంలో జిడిపికి నేటి జిడిపికి తేడా గమనించవచ్చు. ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల, పెట్రో ధరల సవారీ, నిరుద్యోగం, డాలర్ మారకం రేటు అన్నీ గమనిస్తే..మన్మోహన్ ఆర్థిక విధానాలు ఎంత బాగున్నాయో అర్థం చేసుకోవచ్చు. కానీ వీటిని అర్థం చేసుకోని వారు ఇద్దరు మాత్రమే ఉన్నారు. వారిలో ఒకరు ప్రధాని మోడీ, రెండోవారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాత్రమే. కాంగ్రెస్‌లో ఉన్నా మన్మోహన్ ఏనాడూ ఆర్థిక విధానాల నుంచి పక్కకు తొంగిచూడలేదనడానికి ఇదే నిదర్శనం. పివి- మన్మోహన్ నిర్ణయాలను పరికిస్తే నేటి మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు దిగదుడుపే.

**ఆర్థిక విధానాలపై మన్మోహన్‌ది చెరగని ముద్ర**

:భారత ఆర్థిక విధానాలపై మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర వేశారు. ఆర్బీఐ గవర్నర్‌గా, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలతో ఆధునిక ప్రపంచంలో భారత్‌ను ఒక బలమైన ఆర్థిక శక్తిగా నిలబడేలా చేశారు. సమయం వచ్చినప్పుడు ఏ శక్తీ ఆపలేదు. ప్రపచంలో భారత్ కీలక ఆర్థిక శక్తిగా అవతరించడం అన్నది అలాంటి ఆలోచనే అని నేనీ సభకు చెప్పాలనుకుంటున్నా అంటూ 1991లో కేంద్ర ఆర్థిక మంత్రిగా తొలి బడ్జెట్ ప్రసంగంలో ఆయన చేసిన వ్యాఖ్యలు బాగా ప్రాచుర్యం పొందాయి. ఆర్థిక వ్యవస్థను సరళీకరించి భారతదేశం ప్రపంచంలోనే ఆర్థిక సూపర్ పవర్‌గా మారడానికి మార్గం సుగమం చేసిన మన్మోహన్ సింగ్ మన పీవీ నరసింహా రావు చెక్కిన శిల్పమే. విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా మన్మోహన్ తనదైన ముద్ర వేశారు. ఆర్థిక రంగంలో ఆయన అనుభవం, జ్ఞానంతో ఎన్నో గొప్ప అవకాశాలు ఆయనను వెతుక్కుంటూ వచ్చాయి.

1991లో దేశం కఠినమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో ప్రధానిగా ఎన్నికైన పీవీ నరసింహారావు ఆర్బీఐ గవర్నర్‌గా ఉన్న మన్మోహన్ సింగ్‌కు అనూహ్యంగా తన క్యాబినెట్‌లో చోటు కల్పించి ఆర్థిక మంత్రిని చేశారు. దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేసే కీలక బాధ్యతను అప్పగించారు. ఈ సమయంలోనే దేశంలో ఆర్థిక సంస్కరణలకు, సరళతర విధానాలకు మన్మోహన్ సింగ్ శ్రీకారం చుట్టారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపించారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గట్టెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు. 1992లో పీవీ, మన్మోహన్‌సింగ్ కలిసి ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే ప్రపంచంలో మన దేశం తలెత్తుకుని నిలబడేలా చేశాయని ఆర్థిక రంగ నిపుణలు చెబుతుంటారు. 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. పైకి మృదుస్వభావిలా కనిపించినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించారు మన్మోహన్ సింగ్. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం-అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు మన్మోహన్ సింగ్. భారతదేశం ప్రపంచ అణు మార్కెట్లోకి ప్రవేశించడానికి, ఇంధన సంక్షోభాన్ని అధిగమించడానికి ఈ ఒప్పందం దోహదపడింది. యూపీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతిచ్చిన లెఫ్ట్ పార్టీలు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. మద్దతు ఉపసంహరించుకున్నాయి. అయినా మన్మోహన్ సింగ్ వెనక్కి తగ్గలేదు. అవసరమైతే ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమయ్యారు.



## మన్మోహన్ హయాంలో చారిత్రక నిర్ణయాలు


### సమాచారహక్కు చట్టం...ఉపాధి హామీ

### విశిష్ట గుర్తింపు కార్డు ఆధార్‌కు శ్రీకారం

:మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక విధానాలపై చెరగని ముద్ర వేశారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గట్టెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు. ప్రధానిగా పదేళ్లు సేవలందించిన ఆయన దేశ చరిత్రలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకున్నారు. దేశాభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. దేశానికి సరికొత్త దశ, దిశ చూపిన ప్రధానిగా చరిత్రలో నిలిచిపోయారు.2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ మొదటి పర్యాయంలోనే దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి సమాచారాన్ని తెలుసుకునే హక్కు సామాన్యులకు ఉండాలనే లక్ష్యంతో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారు. గ్రామీణ ప్రజలకు వ్యవసాయేతర ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో చారిత్రక ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టారు. ప్రతి పౌరుడికి ఒక విశిష్ఠ గుర్తింపు సంఖ్య ఉండాలని ఆధార్ వ్యవస్థను తీసుకొచ్చారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ చేపట్టారు. మన్మోహన్ సింగ్ పాలనాకాలంలోనే దేశంలో 3జీ, 4జీ సేవల ప్రారంభంతో మొబైల్ సాంకేతిక విప్లవం ఊపందుకుంది. ప్రైవేటు పాఠశాలల్లోనూ కొందరు పేద విద్యార్థులకు ఉచితంగా చదువుకునేలా నిబంధనలు రూపొందించింది. సామాన్యుడి చేతికి పాశుపత్రాస్త్రంలాంటి సమాచార హక్కును అందించింది. దేశంలో 3 కోట్ల మంది చిన్న, సన్నకారు రైతులకు రూ.72 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత మన్మోహన్ ప్రభుత్వానికే దక్కుతుంది. మన్మోహన్ ప్రభుత్వంలో దేశంలో జరిగిన మార్పులను గుర్తించిన ప్రజలు 2009లో మరోసారి యూపీఏ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. 2009 మే 22న మన్మోహన్ సింగ్ రెండోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. పైకి మృదుస్వభావిలా కనిపించినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు, ఉపాధి హామీ పథకం ప్రారంభం వంటి ఎన్నో కీలక పరిణామాలు ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే చోటుచేసుకున్నాయి. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం-అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు. భారతదేశం ప్రపంచ అణు మార్కెట్లోకి ప్రవేశించడానికి, ఇంధన సంక్షోభాన్ని అధిగమించడానికి ఈ ఒప్పందం దోహదపడింది. యూపీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతిచ్చిన లెఫ్ట్ పార్టీలు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. మద్దతు ఉపసంహరించుకున్నాయి. అయినా మన్మోహన్ సింగ్ ఎక్కడా వెనక్కి తగ్గలేదు. అవసరమైతే ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమయ్యారు.

## మన్మోహన్‌తో విడదీయరాని బంధం

### ఇరుదేశాల బంధం బలోపేతం - అగ్రరాజ్యం అమెరికా నివాళి



ప్రముఖ ఆర్థికవేత్త, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల అగ్రరాజ్యం అమెరికా సంతాపం వ్యక్తం చేసింది. యూఎస్-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం చేయడంలో మన్మోహన్ సింగ్ గ్రేట్ ఛాంపియన్ అని కొనియాడింది. ఈ మేరకు యునైటెడ్ స్టేట్స్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆంటోనీ బ్లింకెన్ ఒక ప్రకటన విడుదల చేశారు. గత రెండు దశాబ్దాలలో భారత్, అమెరికా మధ్య అధునాతన సంబంధానికి పునాది వేయడంలో డాక్టర్ సింగ్ సహకారాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 'మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించినందుకు భారతదేశ ప్రజలకు యునైటెడ్ స్టేట్స్ హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తోంది. యూఎస్--భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపర్చిన వారిలో మన్మోహన్ సింగ్ ఒకరు. భారత దేశ అభివృద్ధికి ఆయన గొప్ప పునాదులు వేశారు. యుఎస్-ఇండియా పౌర అణు సహకార ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లడంలో మన్మోహన్ సింగ్ కీలకంగా వ్యవహరించారు. ఈ ఒప్పందం భారత్ అమెరికాల మధ్య బంధాన్ని మరింత దృఢంగా చేసింది. ఆర్థిక సంస్కరణలతో భారత వేగవంతమైన ఆర్థిక వృద్ధికి దోహదపడిన మన్మోహన్ సింగ్ ఎప్పటికి గుర్తు ఉండిపోతారు. ఇండియా, యునైటెడ్ స్టేట్స్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడం కోసం కృషి చేసిన మన్మోహన్ సింగ్ అంకితభావాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటాం' అని పేర్కొన్నారు. సరికొత్త ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశ, దశ చూపిన ప్రధానిగా మన్మోహన్ సింగ్‌ను ఈ చరిత్ర ఎన్నటికీ గుర్తుంచుకుంటుంది. ఇక, ఆయన హయాంలో అమెరికాతో జరిగిన అణుఒప్పందం పెను సంచలనమే..! కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ సహా సొంత పార్టీ నుంచే తీవ్ర వ్యతిరేకత వచ్చినా దానిపై ఆయన (ఓజీనిపనీతజీని ఞాతినిణర) ధైర్యంగా ముందుకెళ్లారు. తన మైనార్టీ ప్రభుత్వానికి వామపక్షాలు మద్దతు ఉపసంహరించుకొని హెచ్చరికలు జారీ చేసినా వెరవకుండా 2008లో అగ్రరాజ్యంతో అణుఒప్పందం చేసుకున్నారు. అందుకేనేమో.. నాటి అమెరికా అధ్యక్షుడు ఒబామా కు ఈయనంటే ప్రత్యేక అభిమానం. ఈ ఒప్పందం కుదిరిన రెండేళ్ల తర్వాత కెనడాలోని టొరంటో వేదికగా జీ20 సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఒబామా మాట్లాడుతూ మన్మోహన్‌పై ప్రశంసలు కురిపించారు. 'ప్రధాని చెబితే ప్రజలు తప్పకుండా వింటారనే మాటను మీరు నిజం చేశారని ఈ వేదికపై నుంచి నేను బలంగా చెబుతున్నా' అని ప్రశంసించారు. ఆ తర్వాత తాను రాసిన 'ఎ ప్రామిస్డ్ ల్యాండ్' పుస్తకంలోనూ మన్మోహన్ గురించి ఒబామా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన అసాధారణ ప్రతిభ కలిగిన నిజాయతీపరుడు అని అభివర్ణించారు. భారత ప్రజల శ్రేయస్సు, ఆర్థిక సంస్కరణల కోసం ఆయన నిబద్ధతతో పనిచేశారని ప్రశంసించారు. తన సంస్కరణ లతో ఎంతోమందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చారన్నారు. తెలివైన, ఆలోచనాత్మక మైన, కపటం లేని నిజాయతీతో కూడిన వ్యక్తిత్వం మన్మోహన్ సొంతమని కొనియాడారు. 1998లో భారత్ పోఖ్రాన్ 2 అణుపరీక్షలు నిర్వహించింది. దీనిపై అప్పట్లో అగ్రరాజ్యం ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ క్రమంలోనే అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ మనపై పాక్షిక ఆంక్షలు విధించింది. అయితే, అమెరికాతో మన్మోహన్ చేసుకున్న అణుఒప్పందం తర్వాత భారత్‌పై ఉన్న ఈ ఆంక్షలు తొలగిపోయాయి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక









# మనం ఏదైనా చేయగలం : సమంత

కష్టతర సమయాల్లో ఎలా ఉండాలో కొంతమంది సెలబ్రిటీలను చూసి నేర్చుకోవచ్చు. అలాంటి వారి జాబితాలో టాప్‌లో ఉంటుంది చెన్నై సుందరి సమంత. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ భామ ఎప్పటికప్పుడు ఏదో ఒక పోస్ట్‌తో ఫాలోవర్లు, అభిమానుల్లో జోష్ నింపుతూంటుంది. తాజాగా ఉదయాన్నే మోటివేషన్ క్లాసులు చెబుతోంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్ట్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. మార్నింగ్ మోటివేషన్.. మనం చేయగలం సామ్ మీ కలలను ఫాలో అవండి.. వాటికి మార్గం తెలుసు.. కొటేషన్‌ను హైలెట్ చేస్తూ.. బహుశా చూస్తూ కూర్చోవడం మంచిది. లేదంటే కాసేపు వేచి ఉండవచ్చు. బిజీ ప్రపంచంలో మీకు కావలసిందల్లా సాధారణ జీవితం. ప్రణాళిక లేకపోవడమనేది కూడా ప్రణాళికలో భాగమే కావచ్చు.. చక్కర్లు కొట్టడానికి.. హ్యాపీ హాలీడేస్ అంటూ క్యాప్షన్ ఇచ్చింది. సమంత ఓ వైపు బెడ్‌పై దుప్పటి కప్పుకొని హాయిగా నిద్రపోతున్న స్టిల్.. మరోవైపు వర్కవుట్ స్టిల్‌ను షేర్ చేయగా.. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గతేడాది శాకుంతలం, ఖుషి సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది సామ్. ఆ తర్వాత హిందీలో వరుణ్ ధవన్‌తో సిటడెల్ వెబ్‌సిరీస్‌లో నటించింది. ఈ ప్రాజెక్టు తర్వాత సామ్ నుంచి కొత్త సినిమా ప్రకటన రావాల్సి ఉంది.

# వీరమల్లులో పాటపాడిన పవన్



టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ హరిహరవీరమల్లు. పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రానికి జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ రెండు పార్టులుగా రానుండగా.. హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా న్యూ ఇయర్ కానుకగా మేకర్స్ ఏదైనా అప్‌డేట్ అందిస్తారేమోనని చూస్తున్న అభిమానులు, మూవీ లవర్స్ కోసం అదిరిపోయే వార్త నెట్టింట వైరల్ అవుతోంది. హరిహరవీరమల్లు ఫస్ట్ సింగిల్‌ను జనవరి 1న మధ్యాహ్నం 12 గంటలకు లాంచ్ చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ పాటను పవన్ కల్యాణ్ పాడటం విశేషం. తెలుగుతోపాటు మిగిలిన భాషల్లో కూడా పవన్ కల్యాణ్ వాయిస్‌తో పాట ఉండబోతుందట. ఇప్పటికే పవన్ కల్యాణ్ పాడిన పాటలు సూపర్ హిట్‌గా నిలువడమే కాదు.. బాక్సాఫీస్ వద్ద సూపర్ హైప్ క్రియేట్ చేశాయి. మరి పీరియాడిక్ డ్రామాకు స్టార్ యాక్టర్ వాయిస్ ఎలాంటి బజ్ క్రియేట్ చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. క్లైమాక్స్‌లో వచ్చే రెడ్ డ్రెస్ ఫైట్‌ను 42 రోజులపాటు చిత్రీకరించినట్టు ఇప్పటికే వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఇక ఇంట్రో సాంగ్, టైగర్ ఫైట్, మహల్ యాక్షన్ పార్ట్, కుస్తీ ఫైట్ సీన్, చార్మినార్ యాక్షన్ సన్నివేశాలు, ప్రీ ఇంటర్వెల్, ఇంటర్వెల్ భారీ యాక్షన్ సీక్వెన్స్, క్లైమాక్స్ వార్ సీన్ అభిమానులకు గూస్ బంప్స్ తెప్పించబోతున్నాయట.



# మోక్షజ్ఞ రెండో మూవీ.. క్రేజీ అప్డేట్ ఇచ్చిన స్టార్ ప్రొడ్యూసర్


టాలీవుడ్ నటసింహం నందమూరి బాలకృష్ణ వారసుడు నందమూరి మోక్షజ్ఞ.. సినీ ఇండస్ట్రీలో ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. హనుమాన్ మూవీతో ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చిన డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తన డెబ్యూ మూవీ చేస్తున్నారు మోక్షు. ఇప్పటికే ఆయన బర్త్ డే సందర్భంగా అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చేసింది. సెప్టెంబర్ లో మోక్షజ్ఞ ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేయగా.. అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. భారతీయ పురాణ ఇతిహాసాల బ్యాక్ డ్రాప్ తో సినిమా ఉంటుందని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. బాలయ్య కీలక పాత్ర పోషిస్తున్నారని తెలుస్తోంది. అయితే డిసెంబర్ 5వ తేదీన మోక్షు డెబ్యూ మూవీ పూజా కార్యక్రమాలు జరగాల్సి ఉన్నా.. అవ్వలేదు.ఆ సమయంలో పలు రూమర్లు చక్కర్లు కొట్టగా.. మోక్షజ్ఞకు హెల్త్ బాలేదని అందుకే పూజా కార్యక్రమాలు జరగలేదని బాలయ్య తెలిపారు. త్వరలోనే జరుగుతాయని చెప్పారు. అయితే మోక్షజ్ఞ రెండో మూవీ ఫిక్స్ అయిపోయినట్లు కొద్ది రోజులుగా జోరుగా ప్రచారం జరుగుతోంది. ఎలాంటి ప్రకటన రాకపోయినప్పటికే నిజమేనని నెటిజన్లు అంటున్నారు. రీసెంట్ గా లక్కీ భాస్కర్ తో సూపర్ హిట్ అందుకున్న వెంకీ అట్లూరి డైరెక్షన్ లో మోక్షజ్ఞ నటించనున్నారని తెలుస్తోంది. ఇప్పటికే స్టోరీ గురించి డిస్కషన్స్ జరిగిపోయాయని సమాచారం. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ.. వెంకీ అట్లూరి– మోక్షజ్ఞ సినిమాను గ్రాండ్ గా నిర్మించనున్నారని టాక్ వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ విషయంపై నాగవంశీ రెస్పాండ్ అయ్యారు. వెంకీ అట్లూరిపై బాలకృష్ణకు గట్టి నమ్మకం ఉందని, అందుకే ఆ ప్రాజెక్ట్ ను ఓకే చేశారని తెలిపారు. లక్కీ భాస్కర్ స్పెషల్ స్క్రీనింగ్ చూస్తున్నప్పుడు, బాలయ్య వెంకీ అట్లూరితో మోక్షజ్ఞ చిత్రాన్ని ధృవీకరించారని తెలిపారు. డైరెక్టర్ పనితనాన్ని బాలకృష్ణ ప్రశంసించినట్లు తెలిపారు. వెంకీ టేకింగ్ పై తనకు ఎలాంటి డౌట్ లేదని బాలయ్య చెప్పినట్లు నాగవంశీ పేర్కొన్నారు. మోక్షు వివిధ జోనర్లలో చిత్రాలు చేయాలని ఆసక్తితో ఉన్నట్లు తెలిపారు. మొత్తానికి నాగవంశీనే మోక్షు రెండో సినిమాను నిర్మించనున్నట్లు క్లియర్ గా తెలుస్తోంది. అయితే ఇప్పుడు బాలయ్య డాకు మహరాజ్ ఆయన నిర్మాణంలోనే రెడీ అవుతున్న విషయం తెలిసిందే. దీంతో ఇప్పుడు తండ్రి.. తర్వాత కొడుకు అన్నమాట.



# మహిళలెవరూ సీఎం సమావేశానికి హాజరుకానవసరం లేదు : పూనమ్‌కౌర్

ఇండస్ట్రీలో ఉన్న సమస్యలపైనే కాకుండా సామాజిక అంశాలపై ఎప్పుటికపుడు గొంతు వినిపించే నటీమణుల్లో టాప్‌లో ఉంటుంది పూనమ్ కౌర్. సోషల్ మీడియాలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని తెలిసిందే. ఈ భామ ఎప్పుడు ఏదో ఒక కామెంట్ వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. మహిళలెవరూ సీఎం సమావేశానికి వెళ్లేంత ముఖ్యమేం కాదంటోంది పూనమ్ కౌర్. ఈ మేరకు పూనమ్ కౌర్ ఎక్స్‌లో ట్వీట్ చేసింది. సీఎంతో సమావేశానికి మహిళలెవరూ కూడా ముఖ్యమైన వ్యక్తులుగా పరిగణించబడలేదు. ఎందుకంటే మహిళలకు ఎలాంటి సమస్యలుండవు. వ్యాపార సంబంధ విషయాలు, హీరోకు సమస్యలు వచ్చినప్పుడు మాత్రం పరిశ్రమ నిలబడుతుంది. కానీ మహిళలెవరికీ సమస్య ఉండదు.. అంటూ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించింది పూనమ్ కౌర్. ఈ కామెంట్స్ సినీ ప్రముఖులతో భేటీను ఉద్దేశించి చేసినవేనంటూ పలువురు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. మరి ఈ కామెంట్స్‌పై ఎవరెలా స్పందిస్తారనేది చూడాలి.

# రెండు పార్ట్‌లుగా విజయ్ దేవరకొండ గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్టు




టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ, జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్ లో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'వీడీ12' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రానుండగా విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. అయితే ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు నిర్మాత నాగవంశీ. ఆయన మాట్లాడుతూ.. వీడీ12 ప్రాజెక్ట్ రెండు పార్టులుగా రాబోతుందని ప్రకటించాడు. ఈ ఆలోచన సినిమా తీస్తున్న టైంలో రాలేదని.. షూటింగ్ స్టార్ట్ అవ్వకముందే ఈ ఆలోచన వచ్చినట్లు తెలిపాడు. అయితే ఈ రెండు పార్టులలో రెండు వేరు వేరు కథలు ఉంటాయని నాగవంశీ చెప్పుకోచ్చాడు. మరోవైపు ఈ సినిమాను వచ్చే ఏడాది మార్చిలో తీసుకురావడానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలిపాడు. ఒకవేళ ఆ టైంలో పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు ఉంటే తమ సినిమాను వాయిదా వేయనునట్లు చెప్పుకోచ్చాడు.

# సల్మాన్‌ఖాన్ సికిందర్ టీజర్ వాయిదా




బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ సినిమాల్లో ఒకటి 'సికందర్'. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 2025 ఈద్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం టీజర్‌ను ఇవాళ ఉదయం 11:07 నిమిషాలకు లాంచ్ చేయాల్సి ఉంది.అయితే మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. దేశమంతా సంతాపం ప్రకటిస్తున్న ఈ సమయంలో ఆయన మృతికి సంతాపంగా టీజర్ లాంచ్ ఈవెంట్‌ను వాయిదా వేస్తున్నాం. టీజర్‌ను రేపు ఇదే (ఉదయం 11:07) సమయానికి లాంచ్ చేస్తామని అధికారిక ఖాతాలో ట్వీట్ చేసింది నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్. సికిందర్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తుండగా.. సత్యరాజ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథ నేపథ్యంలో ఈ సినిమా ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613